The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)
GOLKONDA PATRIKA
HYDERABAD, (Dn.) SATURDAY 10-12-32

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర శు॥ ౧౩ శనివారము ౭-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౯౦

పశుక్షీణత

(వెంకట్రావు దేశముఖు)

మనదేశపు వ్యవసాయకుల అనేక దారిద్ర్యత ముఖ్యముగా పశువులపైననే ఆధారపడియున్న సంగతి సర్వజన విదితము అయినను మనదేశములో పశుపరిపాలనయందు జూపబడుచున్న అశ్రద్ధ ప్రపంచమందు ఏయితర దేశములోనైన జూపబడుటలేదేమో అని సంశయించెదను. ముఖ్యముగా మనము ఆవుజాతికి గలుగజేయుచున్న హానులను వర్ణింప తరము కాదు.

పూర్వము మనదేశమందు ఆవులను కేవలము సంతానోత్పత్తులకు మాత్రమే ప్రత్యేకించియుండిరి. గొడ్డుపోయిన ఆవులను గాని ఈనకట్టని వానిని అప్పుడప్పుడు బీదవారలు సులభముగు వ్యవసాయపు పనుల కుపయోగించుచుండిరి. సాధారణముగ ఆవును అనుకట్టుట ప్రత్యక్ష గోహత్యకు సమానమని సకలజనులయందొక అత్యంత మతవిశ్వాసము ప్రబలియుండెను. ఎవడైన ఆవును నాగటకట్టినాడని తెలిసినచో అతనికి సమాజమందు గౌరవము తక్కువగుచుండెడిది. సాహుకారులప్పిచ్చువారుకారు. పురోహితులతనికి మత కర్మములను జరిపించక ఇబ్బందుల పెట్టుచుండువారు. ఇది సామాన్యప్రజలయందు లేక కొన్నియందున్న విశ్వాసము. కొన్ని లంబాడీలకు మాత్రము పూర్వమునుండియు దాదాపు నలుబది సంవత్సరముల క్రిందట వ్యవసాయము పూర్తిగా లేకుండెను. ఆకాలమందు వారికి ముఖ్యవృత్తులు రెండు పశుపాలన వాణిజ్యము. కొంతమంది గొప్పగొప్ప ఆవులమందలను సాకుచుండిరి. వారు గడ్డికలువ గలిగిన ప్రదేశములను వదలుచు తమసామానంతయును ఆవులపై మోయించుకొనుచు పుష్కలముగా గడ్డిగల ప్రదేశములకు వెళ్లుచుండువారు. క్రమముగా వారు ఆవులపైన గింజలు మోయించు నభ్యాసమునకు దిగిరి. వీరివ్యాపారము మరియు ఆముదాల వ్యాపారము కొంతకాలము పిమ్మట పూర్తిగా వారిపరమే అయినది. ఆకాలమున బండ్లులేకపోవుటచే ధాన్యమంతయు ఆవుల మందలపైనను వేసికొనిపోవుచుండిరి. కోడెలను వెంటనే అమ్ముకొనుచుండువారు. కావున ఈమోతపని దాదాపు గోవులకులను శరీరకష్టము గైకొనుటకు ప్రథమ వీరే పునాదులు పెట్టిరి. పిమ్మట రోడ్లు బండ్లు రైల్వేలు సదనులు వచ్చినకొలది లంబాడీల గోవ్యాపారము పూర్తిగా నశించినది. అవగా ఆవులపైన బరువుమోయించుటవలన లాభముకన్న నష్టమే యెక్కువగా జొచ్చినది. ప్రస్తుతమీ పద్ధతి పూర్తిగా నిలిచిపోయినదని చెప్పవచ్చును. అందుచే ఈలంబాడి జాతివారు ఆవులయందు తండలుకట్టుకొని వ్యవసాయ వృత్తిని అవలంబించి నిలసినవారైరి. కాని ఆవులనుండి శరీరకష్టము గొను పద్ధతి వీరికష్టసాధులయందు బాగుగా ప్రాకినది. వీరు మొగపశువులను మంచిధరలకమ్ముకొని ఆడపశువులను మోటనాగండ్లు కట్ట మొదలిడిరి. ఆవులనుండి కష్టము పొందుచున్నవారు బండివాడ్డెరులను నింకొక జాతివారుగలరు. వీరును లంబాడీవారివలె దేశద్రిమ్మరులే. ఎచ్చటబండి పనులు మొట్టుపని లభించిన అచ్చటికి వెళ్లుచుందురు. వీరు చిన్నచిన్న బండ్లలో రాళ్లుంబి వానిని ఆవులతో తోలు

మందురు. ఈ కేవలము జాతులుకూడా పూర్వము మన ప్రభుత్వ మువారిచే నేరప్రజాతులుగా పరిగణింప బడుచుండెడివి. శ్రీ శివానందామతము బోధించునట్టి గోపవిత్ర భావమెన్నటికిని మనసు కెక్కినదికాదు. కావున నేరము అప్పులను శరీరశోషమునకు గురిచేసిరి.

మొదట నేర గొంతుకచే ప్రారంభింపబడిన ఈ ఆర్యవాకొ నతుల్యమగు పూర్వాచారము గ్రామములంతటను వ్యాపించి యది పోయిన కొంత సారత్స్యములనుండి పరిశుద్ధ్యత్వోద్యమము లేకుండ బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు చీదలతో పాటు ద్రవ్యవంతులు చిన్నవయస్సుగల ఆవుపెయ్యలను వద్దలను ఆయకట్టుకట్టి యున్నమన్నారు. గోమాతయందు మనకుగలమత విశ్వాసము నటుంచుదము. కేవలము ఆర్థికదృష్టితో ఈవిషయమును పరికింతుము. మొదలనుంచి దృఢతరములగు మంచి ఆవులే వ్యవసాయపు పనికి అనుగుణములగును. కావున ఆవియే తమ పిల్లలకై మొదట బలియగుచున్నవి. మధ్యలనైన యవి మాత్రము సంతానవ్యాప్తికై మిగులుచున్నవి. మంచిపశువునందే పెయ్యలను వ్యవసాయమున సుపయోగించుటచే గర్భధారణశక్తి వానియందు నానాటికిని నశించును. కొన్ని గర్భములు దాల్చినను శరీరకష్టము చేయుటచే త్వరగనే గర్భవిచ్ఛిత్తి నొందు చుండును. గర్భములనుండి తప్పించుకొని దూడపుట్టినను అది మిక్కిలి బలహీనముగా నుండును. పుట్టిన తరువాత కూడా తల్లిపాలు లేక చచ్చువాని సంఖ్య చెప్పనలవికాదు కదా! కొన్ని సంఘములలో ఆవుపాలను వాడకయైన దినము ఆ తల్లిపాలనే అనుకలు గట్టుచున్నారు. ఆయినా నేటి దినమున ఆవిరి ఈయన పాలనుకూడా కట్టుట సంభవించుచున్నది. తెగదూడలను చెక్కకట్ట చెట్లను నిలుగడీసి అంబా యని అరచుచుండ తల్లి పాలను గాగిండ్లను కట్టికొనుట చూచునపుడు హృదయము బ్రద్దలగు చుండును. ఇందుచేత దూడమేత మేయుటకుకూడా వీలుకాదు. ప్రాంతమునుండి కొండుజాతుల వరకు ఆదరిస్తున్న గోమాత దూడ తెలు పాలివ్వగలదు? మొదటినుండియే కడుపునిండ పాలుపోసి పెంచక దూడ యెంతబలిష్ఠముగా నుండగలదు? ఈ విషయము లిచ్చట తెలుపుట కవసరము లేదు.

ఈవ్యాధి మనయందెప్పుడే వ్యాపించుచున్నది. గతపదివత్సరములలో అపారనష్టము కలిగినది. పరిస్థితు లిటులనే వుండినచో ముందెట్టి దుష్పరిణామములు కలుగునో చెప్పవీలు లేదు. భారతజాతి జీవనాధారము వేల సంవత్సరములనుండి కూడా గోజాతియే! మన వ్యవసాయ మంతయు ఎద్దులపైనే ఆధారపడి యున్నది. ఇదివరకే ఎడ్లు పూర్వము కన్న మిగుల బలహీనములైనవి. పల్లెటూరియందు పాడి తక్కువైనందువలన శిశువులకు పాలదొరకక క్షయవ్యాధి బారిబడుచున్నారు. గోక్షీణతవలన భారతీయుల క్షీణతయే అని లెక్కించవలయును. కావున దేశీయ సోదరులందరు రానున్న ఈ ఉపద్రవమును గురుతెరుంగ వలయును. ఈ సమయమున ప్రభుత్వమువారు శాసనమొనర్చి గోజాతిని రక్షించినగాని లాభములేదు. దీనికై ప్రకృతమాందోళన మొనర్చుటకు హైదరాబాదు పశురక్షక మండలివారు పూనుకొనవలయును. అధికారవర్గము నందుండి పశుసంతానాభివృద్ధికై మిగుల శ్రద్ధ చూపుచున్న కొలిన్సు దొరగారిని వానివినాశమునకు కారణభూతమగుచున్న ఈ ఆచారమును అపుటకు ప్రయత్నించుటకు మనము ప్రార్థించవలయును. ముఖ్యముగా జమీందారులు రైతులు యీవిషయమై శ్రద్ధగైకొన వలయును.

ఆయుధ విసర్జన సమస్య

అయిదు ప్రభుత్వముల ప్రతినిధులు వింబాలగించుట

లండను, డిశెంబరు ౫:—

ఈనాడు అంతర్జాతీయముగ పరపబడిన ఆయుధ విసర్జన విధానమును బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, ఇటలీ ప్రభుత్వములవారు అంగీకరించిరని తెలియుచున్నది. వాన్ న్యూరాత్ గారితో సహా అయిదు ప్రభుత్వముల ప్రతినిధులు మాక్డొనాల్డుగారిచే యేర్పాటు చేయబడిన విందులో పాల్గొనిరని తెలియుచున్నది. జర్మనీవారు యీ ఆయుధవిసర్జన విధానమును అంగీకరించినచో ఆయుధ విసర్జన సభ జరుగ వలసిన ఆవశ్యకతనుబట్టి కొంత కాలమునకై వాయిదా వేయుటకై ఒక సంఘము యేర్పాటు చేయబడునని తెలియుచున్నది. చిన్న చిన్న ప్రభుత్వములవారిచే కొన్ని ఆక్షేపణలు సూచింపబడవచ్చునని తెలియుచున్నది.

ఉప్పరపల్లి శాసనము

(కాకతీయ వరదరాజులు)

గతపత్రికయందు విద్వాన్ ... శాస్త్రిగారు ఉప్పరపల్లి శాసనమును విమర్శించిరి. [illegible]

శాసన కాలము, శాసన కాలాంశము. [illegible]

[illegible]

ఉప్పరపల్లి [illegible]

[illegible]

ఇంతేగాక కలప్రవీసులు సాయంకాలమున మారేడు [illegible] ... [illegible] ... నిమ్ముతలోం ప్రాయశ్చిత్తము జరిగెను [illegible] నిర్ణయములు ... [illegible]

కేరళ రాష్ట్ర యువజనసభ

కన్ననూరులో లాఠీప్రయోగము

నవంబరు ౨౫ వ తేదినాడు కేరళ రాష్ట్ర యువజనసభ కన్ననూరులో జరుపకూడదని మేజిస్ట్రేటు యిదివరకే ౧౪౪ వ సెక్షను ఉత్తర్వును జారీచేసియుండెను. అయినను ఉదయం ౯ గంటలకే సభ ప్రారంభ మయ్యెను. అస్పృశ్యత యుండరాదనియు, గురువాయూరు దేవాలయములోనికి హరిజనులను రానీయవలె ననియు తీర్మానములు చేసిరి.

తర్వాత ఊరేగింపు బయలుదేరి యర్ధఫర్లాంగు దూరము సాగునప్పటికి ౫౦ పోలీసులతో సబ్ యిన్స్పెక్టరు ఎదురై ఊరేగింపు సాగ కూడదని అందరిని వెళ్లిపొమ్మనెను. అయినను ఉత్సాహము నందుండువారు కదలనందున లాఠీలతో దెబ్బలు కొట్టబడెను. చాలమందికి దెబ్బలు తగిలెను. ౧౫ మంది అరెస్టు చేయబడిరి.

పండిత జవహర్లాలు గారిస్థితి

జవహర్లాలు గారున్న డేరాడూను జెయిలునుండి విడుదలయి వచ్చిన పండిత నరదేవశాస్త్రి గారు జవహర్లాలుగారికి డేరాడూను జైలుకు వచ్చినపుడు ౧౫౬ పౌనుల తూకముండిరి. యిపుడు ౧౩౭.౧/౨ పౌనుల తూకము మాత్రమున్నదనియు దంతముల బాధ యింకను తగ్గలేదనియు, నోప్పి హెచ్చుటవల్ల గతవారము ఒకదంతము లాగించిరనియు, దంతముల బాధ యింకను తగ్గలేదనియు, వారుతమ బంధువులను కలిసికొని సెలవైనదనియు చెప్పిరి.

అమృత బజారుపత్రికా కేసు

ప్రద్యోతకుమార భట్టాచార్యి అనువాని చెరసాల హత్యకేసులో ఉరిశిక్ష విధించుటకు పూర్వమే అమృత బజారుపత్రికలో ప్రచురింపబడిన విచారణనుగూర్చి, రెండు వ్యాసములు వ్రాసిన విమర్శ వ్యాసములు ముద్దాయి అన్యాయముగ శిక్షింపబడెనని సూచించుటచే కోర్టుధిక్కారము గనుక అపత్రికయొక్క సంపాదకునికి నెలల కారాగారశిక్షయు ప్రచురణకర్తకు నెల కాలము శిక్షయు న్యాయమూర్తులు విధించిరి.

హరిజనులకు దేవాలయ ప్రవేశము

శాసన నిర్మాణయత్నములు

హిందువులలో కొందరిని అస్పృశ్యులని యెంచివారి శ్రేయస్సునకు అవకాశములేకుండ చేసిన అనాది దురాచారమునకు ఇప్పుడనేకులు ప్రజలు ప్రతికూలురుగ నున్నారు. హిందువులలో భేదబుద్ధిలేక అందరికిని సమభావము సర్వమునకు అనుకూలమగు స్థలము దేవాలయము మొక్కటియే. ఈ దేవాలయములలోనికి హరిజనులు ప్రవేశించుటకు ప్రజలనేకులు అనుకూలురుగ నున్నను, దేవాలయముల ట్రస్టీలు మద్రాసు హిందూమతధర్మ యెండోమెంటు చట్టములోని ౪౦ వ సెక్షను ఇందుల కడ్డము వచ్చుచున్నదని వాదించుచున్నారు. ఈ అడ్డును తొలగించుటకై డాక్టరు సుబ్బరాయన్ గారు జనవరి నెలలో జరుగబోవు శాసనసభ కొకబిల్లును సంపాదింప గోరియున్నారు. నవంబరు 30వ తేది నాడు ఈ బిల్లువిషయమై సుబ్బరాయను సి రాజగోపాలాచారి గారితో కలిసి మద్రాసు గవర్నరుగారితో మాట్లాడిరి. అనుమతికై సుబ్బరాయనుగారు రాజప్రతినిధి గారినికూడ కోరుచున్నారు. మద్రాసు ప్రభుత్వము వారీవిషయమై అడ్డుపడునట్లు తోచదు.

భారత శాసనసభలో సి యస్. రంగయ్యరు గారు మరియొక బిల్లును ప్రవేశపెట్టుచున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనా విధానమందెట్టి చట్టములున్నను ఎట్టి ఆచారములు అలవాట్లు ఉన్నను సంఘమునందు సవర్ణులు అవర్ణులు అను వ్యత్యాసము ఎవరికిగూడ సివిలు క్రిమినలు కోర్టులలో న్యాయము నిచ్చుసందర్భమున పరిగణింప గూడదు.

గురువయ్యూరు దేవాలయ ప్రవేశసమస్య

ప్రజాభిప్రాయమును గ్రహించుట కేర్పాటులు

గాంధిమహాత్ముని యాజ్ఞ ననుసరించి శ్రీ॥ శ్రీ॥ చిత్తరంజనదాసుగారి సోదరియగు ఊర్మిళాదేవియు, శ్రీమతి కస్తూరిబాయియు, గురువయ్యూరు దేవాలయప్రవేశమును హరిజనులకు సమస్తులు ప్రసాదించునటుల ప్రచారము సల్పుటకై నవంబరు ౨౮ వ తేదినాడు కాలికట్టువచ్చిరి. వీరికి స్టేషను వద్ద సి రాజగోపాలాచారిగారు సదాశివరావు గారు, కే. మాధవన నాయరుగార్లు స్వాగత మొసంగిరి.

అస్పృశ్యతానిర్మూలనసంఘ కార్యనిర్వాహకులు అనుమతియముకూడి కార్యక్రమము నిర్ణయించిరి. పొన్నాని తాలూకాలో ప్రజాభిప్రాయ గ్రహణమును ప్రచారము చేయుటకు, కే. మాధవన్ నాయరుగారిని డైరెక్టరుగా నియమించిరి. మాధవన్ గారును గ్రహించుటకు పాటుపడెదరు. ఈ కార్యము డిసెంబరు ౨౫ వ తేదిలోగా ముగియగలదు

పొన్నాని తాలూకాను ౫ భాగములుచేసిరి. ప్రతిభాగమునకు ఒక మేనేజరు, అసిస్టెంటు నియమింపబడుదురు తాలూకా కార్యనిర్వాహకుల సంఘము యొక్క సహాయ కార్యదర్శులు విమర్శింతురు. ప్రతిభాగము మరల చిన్న చిన్న భాగములుగాచీల్చి నాయకత్వములో తయారగుటకు ఏర్పాటు చేయబడును. ఈ కారణమునకు ౨౫౦ మంది ప్రచారకులవసరము.

స్వంత కమ్ముల్లను చుట్టూ వున్న పుస్తకముల్లలో గ్రహింతురు. ఒకపుస్తకమునందు సవర్ణుల పేర్లు మాత్రము, రెండవపుస్తకమునందు యుక్త వయస్కులగు స్త్రీల పేర్లును, మూడవపుస్తకమునందు స్త్రీల పేర్లను తీసికొందురు.

ఈ యేర్పాటువలన తాలూకాలోని సవర్ణకుటుంబముల సంఖ్య దేవాలయప్రవేశానుకూల ప్రతికూలతటస్థులసంఖ్యలు తేలగలవు. వోటునిచ్చువారికిందవతీర్మానమున కనుకూలముగనో ప్రతికూలముగనో తమయభిప్రాయమును తెలుపవలెను.

"పరిశుభ్రముగా నున్నట్టియు, యిదివరలో దేవాలయములోనికి నిషేధింపబడినట్టియు హిందువులు కన్నివర్ణములవారికిని గురువాయూరు దేవాలయములోనికి ప్రవేశమిచ్చుటకు నేనుసమ్మతించుచున్నాను. వీరు దేవాలయములోని భక్తుల విధానములననుసరించి ప్రవర్తింపవలెను."

ఈ కార్యమునకు తోడ్పడుటకు శ్రీమతి యూర్మిళాదేవి కస్తూరిబా యిగార్లును, సి. రాజగోపాలాచారి సదాశివరావు, మన్నాథపద్మనాభపిళ్లై కే. మాధవన్ నాయరు, యు. గోపాలమీనన్ గార్లును, శ్రీమతి కార్త్యాయనమ్మగారును కేరళమందంతట ఉపన్యాసములిచ్చెదరు. ఈ ప్రచారము గురువాయూరునందు డిసెంబరు 3 వ తేదినుండి ప్రారంభమగును.

అస్పృశ్యతా నిర్మూల నోద్యమము

కర్ణాటక లింగాయతుల శంక

మహాత్ముని యుత్తరములు

కర్ణాటక లింగాయతుల నాయకుడగు ఎ. జి. దొట్టమేటి లింగాయతుగారు గడగులో కర్ణాటకబంధు పత్రిక సంపాదకుడగు సి. వి. హేరిమఠ్ గారు నవంబరు 30 వ తేది సాయంకాలము మహాత్ముని సందర్శించిరి.

"అస్పృశ్యతా నిర్మూలనము వీరశైవ సిద్ధాంతమునకు ప్రతికూలము కాదనిమీరు గట్టినమ్మకముగలదా?" అనివీరడిగిరి.

"అస్పృశ్యతా నిర్మూలనము ఏమతమునకు కూడ విరుద్ధముగాదని నేనుహామీగా చెప్పగలను. అట్టిమతమేదైన నున్నచో అది మతముగాదని సులభముగానే చెప్పవచ్చును." అని మహాత్ముడు తెలిపెను.

ప్రశ్న.-అస్పృశ్యతా నిర్మూలనము దేనితో పూర్తియగు ?

ఉత్తరము:-హిందూ సంఘమున యితరవర్ణములవారికిగల హక్కులన్నియును హరిజనులకు గూడ లభించుటతో పూర్తియగును.

ప్రశ్న:- సత్యాగ్రహ మొనరించుటకు చాలమంది సిద్ధముగా నున్నారు.

ఉత్తరము:-౧౯౩౩ జనవరిలోగా ఎవరును సత్యాగ్రహము చేయకూడదు.

కాలమాన నివేదిక

౧౩౪౨ దై ౨౨ తో అంత్యమగు వారమునకు

ముఖ్య విషయములు

శీతోష్ణస్థితి

ఈవారమంతు సామాన్యముగా వర్షము లేకగాకురియు చుండెను. నాందేడు జిల్లాయంతటను వర్షము లేకయే యుండెను. మొత్తముమీద సంస్థానమునకంతయు 0.33 ఇంచులు కురిసెను రాయచూరులో 3.20 ఇంచులు నిలంగలో ౨.3౫ ఇంచులు ముక్తులలో ౨.0౫ ఇంచులు కిల్లబ్బూలో ౨.0౨ ఇంచులు ముఖ్యమగు మొత్తములు.

పైరులు

చెరకు బీదరులోను, నిజామాబాదులోను కోతపడ చేను ఖరీఫున్ను, రబీయున్ను కోతజరుగుచున్నవి బీదరు జిల్లాల్లో పంట్ల ఎలుకలవలన ఖరీఫుకు కొంతనష్టము సంభవించినది. వర్షలోపము వల్లను తెగులు వల్లను నిజామాబాదులో కొన్ని చోట్లను, జలలోపమువల్ల వరంగల్లులో కొలది చోట్లను ఇటీవలి వర్షములవలన మెదకు కరీంనగరములలోను అధికనష్టము కల్గినది

మెదకు మహబూబునగరులలో అచ్చటచ్చట నారి పైరుకు భూములను సిద్ధము చేయుచున్నారు.

వ్యవసాయ సామాగ్రి

పశువుల మేతము చాలును నాందేడు, ... జాను, మెదకు, మహబూబునగరు, నిజామాబాదు, వరంగల్లు ఆదిలాబాదులలో పశువ్యాధి విరివిగా నున్నది.

ధాన్యముల ధరలు

మొత్తము రాష్ట్రమందంతయు సరాసరి లెక్కకట్టి చూచినచో ఈవారమంతు హాలీసిక్కా రూపాయ ఒకటింటికి క్రింద తెలిపిన్ని శేర్లు సూచింపబడిన ధాన్యముల ధరలుగా నుండెను

గోధుమలు — ౧౦ శేర్లు
బియ్యము — ౭౹౧ శేర్లు
జొన్నలు — ౧౬ శేర్లు

నైజాం రాష్ట్రములో ధాన్యముల ధరలు

నవంబరు ౫ వ తేది మొదలు ౧౯ వ తేదివరకు

ధాన్యము పేరు	౧ హాలీసిక్కా రూపాయకు	శేర్లు	ఛటాకులు
మొరటుబియ్యము	౧ హాలీరూపాయకు	౭	౧౫
మొదటిరకపు వడ్లు	,,	౧౬	౬
రెండవరకపు వడ్లు	,,	౧౯	౯
గోధుమలు	,,	౯	౫
జొన్నలు	,,	౧౪	౪
రాగులు	,,	౧౬	౧౫
మొక్కజొన్న	,,	౧౬	౨
శెనగలు	,,	౧౨	౦
ఉప్పు	,,	౭	౧౧

గోకినేపల్లి రైతు సంఘకార్యదర్శికి జవాబు

మ॥ ఘ॥ వ॥ నిజాము సర్కారువారి వార్తాలయమునకు డైరెక్టరగు కాదిర్ హుసేను ఖానుగారిటుల వ్రాయుచున్నారు:—

గోల్కొండ పత్రికా సంపాదకులకు,

అయ్యా,

౧౯౩౨ సెప్టెంబరు ౨౧ వ తేదినాటి మీపత్రికలలో "తెలుగు ఖానూను పుస్తకములు" అనుదానిని గురించి కొంతవిమర్శ ప్రకటింప బడినది. శాసనసభవారు నిర్ధరించిన శాసనములన్నియు తెలుగులోనికి తర్జుమా చేయబడి అఫిషియలు గజెటులో ప్రకటింప బడినవి అనిమర్శయందే తెలుపబడిన మాదిరి ఖానూనులు మాత్రము అట్లులేక అయినను అవిచాలాకాలము నుంచి సంస్థానమందముల్లో నున్నవి

పాఠశాల స్థాపన

భువనగిరి

(ఒక విలేఖరి)

యిచ్చట ప్రజాసేవక సంఘమువారి ఉద్యోగం వలన ఒక పాఠశాల హరిజనుల కొరకై స్థాపింపబడినది. ఈ క్రింద నుదహరింపబడిన విధమున చందాలు మాసవిరాళముల సహాయ్యనము గావించినారు.

శ్రీయుత పులిమామిడి క్రిష్టారెడ్డిగారు.	౧-౦-౦
,, ఎడ్ల వెంకటాద్రిగారు.	౨-౦-౦
,, ధర్మాచార్యులుగారు.	౦-౪-౦
,, ఒక హరిజనాభిమానిగారు.	౧-౦-౦
,, ఒక హరిజనాభిమానిగారు.	౧-౮-౦

ఇదిగాకను శ్రీయుత పులిమామిడి క్రిష్టారెడ్డిగారు. తమ భూమియందుండు కుటీరము సుమారు ఆరుమాసములు కొరకై పాఠశాలకు ఉచితముగా నొసంగిరి. వీరి హరిజనాభిమానము ప్రశంసనీయము.

ఉస్మానియా విశ్వవిద్యాలయ సభ

డిసెంబరు ౧౧ వ తేది ఆదివారమునాడు

డిసెంబరు ౧౧ వ తేది ఆదివారము సాయంకాలము ౪ గంటలకు టియుకత్ మహలులో మహారాజా సర్ కిషన్ పర్షాద్ బహదూరుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలా విద్యార్థులకు బహుమానములిచ్చెదరు

గోలకొండ పత్రిక
అంగీరస నామసం॥ మార్గశిర శు॥ ౧౦
శనివారము

మద్యపాన నిరోధము

మద్యపానము వలన కలుగునష్టము అపరిమితమని యొప్పుకొనని జ్ఞానవంతుడుండడు. మితిమీరిన దేహశ్రమను జేయు బీదకూలివారు తమకు మద్యపానమావశ్యకమని భావింతురు. కాని అది యజ్ఞానజమగు దోషము. మద్యము మైమరచునట్లు జేసి ఆసమయమునకు వడలి నొప్పులను మరచునటుల చేయును గాని దాని వలన ఆరోగ్యమునకు భంగము కలుగును. ఈవిషయము ప్రతి వైద్యశాస్త్రము గ్రహించినది. ఇట్లు శరీరారోగ్యమునకు భంగము కలుగుటయేగాక ద్రవ్యనష్టముకూడ యేర్పడుచున్నది. కూలినాలి చేసి బ్రతుకువారు తమ రాబడియములో మద్యపానమునకై వినియోగించుదానిని మిగుల్చుకొనగలుగుచో యిప్పటికన్న ఎక్కువ సుఖమైన జీవనము చేయగలరు. మత్తుపదార్థముల సేవకలవడిన వారు అయలవాటును తప్పించుకొనలేక తమయాహారములో విశేషభాగమును దుర్వ్యయము చేయుచున్నారు. ఇది యంతయు దబ్బచిబ్బరోగమును కొని తెచ్చుచున్నది

మన హైదరాబాదు రాష్ట్రమునందు మద్యపానము విశేషముగా నున్నది. పల్లెలలో నీదురభ్యాసమెక్కువగా నున్నదని హైదరాబాదు కేంద్ర సహకార సంఘమహాసభయందు సహకారోద్యమాపజయకారణములను దెల్పుసందర్భమున మన శాస్త్రులు [illegible]గారు సూచించియుండిరి. మద్యపానపు ఖర్చులకు లొంగి మితవ్యయమునకు దూరులైనవారు సహకార సంఘములకు చేటు దెచ్చుననుటలో సందేహము లేదు.

ఇట్టి మద్యపానదోషముల నిర్మూలించుటకు మ॥ ఘ॥ వ॥ నిజాము సర్కారువారు ప్రజాందోళనా ప్రాబల్యమునకు ముందే ప్రయత్నము చేయుట మంగళము. సర్కారువారు మద్యపాన నిగ్రహ సంఘమను పేర నొక చిన్న సంఘమును ఏర్పరచినారు. ఈ సంఘమునకు హైకోర్టునందు ప్రధాన న్యాయాధిపతిగానున్న నవాబు మిర్జాయార్జంగు బహద్దూరు గారధ్యక్షులు. పోలీసుకమీషనరగు రాజబహద్దూరు వెంకటరామారెడ్డిగారును, సికింద్రాబాదులో గౌరవమేజస్ట్రేటులగు ఖాను సాహెబు అబ్దుల్ కరీం బాబుఖాన్ గారును, హైకోర్టు జడ్జియగు రాయ్ బిశేషర్నాథ్ గారును, రెవరెండు యఫ్. సి. సేకట్ గారును వరంగలు సుబేదారగు దొరాబ్జి బి. చెనాయిగారును సభ్యులు. అధ్యక్షుడును సభ్యులును గొప్పపదవులయందున్నారు గనుక వీరు దృఢనిశ్చయముతో మద్యపాన దురభ్యాసమును నిర్మూలింప నుద్యమించినచో మద్యపానము తక్కువయగుటకు సందేహము లేదు. వీరికి చాలమంది తోడ్పడగలరు.

ఇటువంటిదేయైన మద్యపాన నిగ్రహ సంఘమొకటి మద్రాసురాష్ట్రమునందు కూడ ప్రజాభిప్రాయము యొక్క యొత్తిడివలన ఏర్పరుపబడియుండెను. అయితేను ఆ సంఘము తుదకు నిష్ప్రయోజనమైనది. ఈ పద్ధతి వలన కొందరికి సుఖమైన యుద్యోగములు లభించుట యేతప్ప అందువలన కలిగినలాభమేమియు లేదాయెను. ఆ సంఘము తరపున మద్రాసు రాష్ట్రమునందంతటను మద్యపానమువలని దోషములను ప్రజలకు బోధించుటకు కొందరు ప్రచారకర్తలు మోటారులలో ఊరూరికి ప్రజలద్రవ్యముతో తిరుగుచు హాయిగా బత్తెములననుభవించుచు తమకు యిష్టమున్నచోట యేవో రెండు మూడు మాటలను చెప్పుచుండిరి. తుదకు మదరాసుశాసన సభవారు విసిగి ఈశాఖను వృథా ఖర్చులయని తీసివేయగోరిరి

మన మద్యపాన నిగ్రహశాఖవారు అటువంటిగాక అవ్యాజముగ కృషిసల్పుచో విద్య నంతయు ఉర్దూ భాషలో గఱపుట కేర్పాటులు గావించి మాతృభాషలో విద్య నేర్పుట కాదర్శప్రాయులైనటుల మద్యపానమును తగ్గించుటయందును ఆదర్శప్రాయులు కాగలరు

ఇప్పటికేర్పడినది గనుక ఇది మద్యపాన నిగ్రహ సంఘమేగాని మద్యపాన నిర్మూలన సంఘముగాదు. మద్యపానమును తగ్గించుటతో మాత్రము తృప్తిపడుట ఉపద్రవకరమైన రోగమును తగ్గించి అంతట మందును నిలిపివేయుట వంటిది. కాబట్టి నిగ్రహ ప్రయత్నము జయమునొందినపుడు ద్విగుణీకృతమగు శ్రద్ధతో మద్యపానమును నిర్మూలించుటకు యత్నింపవలెను. నిర్మూలనము మనస్సునందుంచుకొని కృషిచేసిన గాని నిగ్రహమందు జయము గలుగదు

గురువయ్యూరు దేవాలయ సమస్య

ఇప్పుడు భారత దేశమునంతటను గురువయ్యూరు దేవాలయసమస్య అగ్రస్థానము నాక్రమించుకొనియున్నది. అనేకములగు స్థలములలో అస్పృశ్యులకు దేవాలయములలోనికి ప్రవేశము నొసగుచున్నను గురువయ్యూరు దేవాలయకవాటములుమాత్రము అస్పృశ్యులయెదుట బంధింపబడియేయున్నవి. ఆకవాటములను తెరచి గురువయ్యూరు దేవాలయములోనికి అస్పృశ్యులకు ప్రవేశము కల్పించుటకై కేలప్పనుగారు దేవాలయముయెదుట నిరాహారదీక్షను బూనియుండిరి. కాని గాంధిమహాత్ముని యాజ్ఞను శిరసావహించి ఆదీక్షను తాత్కాలికముగా మానియున్నారు. జనవరి ౨వ తేదిలోపల గురువయ్యూరు దేవాలయములోనికి అస్పృశ్యులను రానీయనిచో గాంధిమహాత్ముడు కేలప్పనుగారితోగూడ ఆనాటినుండియు ఉపవాసము జేసెదనని ప్రతినపట్టినాడు.

గాంధిమహాత్ముని ప్రాణములకు [illegible] భారతదేశమునకెటువంటి నాయకుడు [illegible] ఇందువలన నెంతటి మొండి [illegible] గురువయ్యూరు దేవాలయము లోనికి అస్పృశ్యులకు [illegible] జేసి అస్పృశ్యతను నిర్మూలించుటకు తోడ్పడు విషయమునందు [illegible] ప్రాక్పశ్చిమాచారవ్యవహారసంయోగకాలమున అస్పృశ్యతా నిర్మూలనమునకు ప్రతికూలురగువారు మిక్కిలి తక్కువ. వీరుకూడ క్రమముగా తమమొండిపట్టును వదలి సర్వమానవ సమభావమును గ్రహించుచుండినారు. కావున ఈసమయము నవకాశముగా గొని వివిధభారతీయనాయకులు ప్రజాభిప్రాయమును సంపూర్ణముగా అస్పృశ్యతానిర్మూలనానుకూలముగ నొనర్చుటకు నిరంతర కృషి సల్పుచున్నారు. గాంధిమహాత్ముని సతీయగు కస్తూరిబాయిగారును, శ్రీమతి ఊర్మిళాదేవిగారును, దక్షిణ హిందూదేశమున ప్రచారము చేయుచున్నారు. వీరియుద్యమములన్నియు సఫలములగునని యే చెప్పవచ్చును.

గురువయ్యూరు దేవాలయ ప్రవేశసమస్యయందు గమనింపదగినవిమూడు ముఖ్యవిషయములుగలవు. గురువయ్యూరు దేవాలయమునకు బోవు ప్రజలెక్కువమంది హరిజనులను ఆగుడిలోనికి రానిచ్చుటకనుకూలురా ప్రతికూలురా అనునది మొదటివిషయము. ఆప్రజ లెక్కువమంది ప్రతికూలురగుచో మహాత్ముడు జనవరి ౨వ తేదినాడు ఉపవాసమును ప్రారంభింపనని దెలిపినారు. ప్రజాభిప్రాయ మనుకూలముగనున్నను మద్రాసు దేవాదాయచట్టము గురువయ్యూరు దేవాలయ ప్రవేశమునకు కష్టము కలుగుచున్నదని ఆదేవాలయపు తాళము వశమునగల జామొరినుగారు నుడివినారు. ఇట్లు అడ్డుపడుమాట నిజమైన యెడ గాంధిగారు జనవరి ౨వ తేదినాడుపవాసమును ప్రారంభింపనని చెప్పినారు. మూడవవిషయమేమనగా, ఆదేవాలయము జామొరినుగారి సొంతసొత్తుగా వచ్చుచున్న అట్టిసందర్భమున ఉపవాసము తగనిదని గాంధిమహాత్ముడు మానుటకు సమ్మతించుచున్నాడు. అప్పుడు జామొరినుగారిని నిర్బంధించుట వ్యక్తిస్వాతంత్ర్య సూత్రవిరుద్ధమగును.

గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులు ప్రవేశించుటకు ఆదేవాలయమునకు పోవువారిలో అధికసంఖ్యాకులు అనుకూలురనియే వివిధవార్తలవలన దెలియుచున్నది. కావున ప్రజాభిప్రాయము దేవాలయములోనికి హరిజనులను రానిచ్చుటకు అననుకూలమనెడు సాకును జామొరినుగారు చెప్పజాలరు. ఇప్పుడీవిషయమున మిగిలియున్న కొద్దిసందేహమునుగూడ తీసివేయుటకు స్థానికనాయకులును శ్రీమతి ఊర్మిళాదేవి మొదలగువారును ప్రయత్నించుచున్నారు. వీరు గురువయ్యూరు ప్రాంతమునందలి ప్రజలలో ఒక్కొక్కరి యభిప్రాయమునుకూడ గణించుట కేర్పాటులుగావించినారు. ఇవన్నియు త్వరలో ప్రజాభిప్రాయము హరిజనుల దేవాలయములలోనికి పోవుటకు అనుకూలముకాదని నిరూపింపగలవు. ఈసందర్భమున గురువయ్యూరు ప్రాంతమునందేగాక భారతదేశమంతటను ప్రజాభిప్రాయము హరిజనుల దేవాలయప్రవేశమునకనుకూలముగా [illegible] విఘ్నములను నిర్మూలించుటకు యత్నములు [illegible]

[illegible] ప్రశంసనీయము. [illegible] హరిజనులకు దేవాలయప్రవేశము [illegible]

ది యనబడుటలో గణించుటకై ఏర్పడిన గాంధి సేవాసేనకు మన నగరమునకూడ నొక శాఖనే ర్పరచి పనిజరుపుచున్నవారి విజ్ఞప్తి స్థలాంతర మునయున్నది హైద్రాబాదు రాష్ట్రమందంత యు నిట్టి ప్రయత్నము జరుగుటమంచిది ఎట్లనా డలోబుట్టిన యస్పృశ్యతానిర్మూలనోద్యమమహా ప్రవాహము మనరాష్ట్రమునగూడజొచ్చినది.ఇట్టి మహాప్రవాహముల నాపజాలుటవెఱ్ఱితనము. అ స్పృశ్యులు దేవాలయప్రవేశమొసరించువిషయము నతీవ్రప్రాతికూల్యమును వహించు హిందువులు మ నరాష్ట్రమందుగూడ అతిస్వల్ప సంఖ్యాకులు. ఈ అల్పసంఖ్యాకులు గూడ నిష్పక్షపాతముగానాలో చించినచో హరిజనులకు దేవాలయప్రవేశమునకను మతించుటకడ్డుచెప్పరనియే మాయభిప్రాయము కాపు న ప్రముఖులందరు జాగుసేయక అస్పృశ్యతాచా రము ఎట్లుకళంకమో నిరూపించుటకు యుద్య మించినచో అల్పసంఖ్యాక ప్రతికూలురుసైతము త్వరలో అనుకూలింతురు. ఒక్కొక్కస్థలమందు గూడ అధికసంఖ్యాకులు హరిజనులను దేవాలయ ములోనికి రానిచ్చుటకు కోరుచున్నారని వారికి పంపబడిన సంతకములవలన జామొరిన్‌గారికి తెలిసినపుడు గురువయ్యూరు దేవాలయమును హరి జనులకు తెఱచుటకు ఒక అభ్యంతరము తీరినదగు ను. ఇకచట్టపుఅడ్డును దీసివేయుటకు మద్రాసు శాసనసభయందు త్వరలో డాక్టరు సుబ్బరాయ నుగారొకబిల్లు ప్రవేశపెట్టబోవుచున్నారు. ఈ బిల్లునెగ్గిశాసనమగుచో జామొరిన్‌గారు తప్పక గురువయ్యూరు దేవాలయకవాటములను హరి జనులకు తెరువగలరని వారు టి. ఆర్ రామ చంద్రయ్యరుగారికి వారిచ్చిన యుత్తరముబట్టి స్పష్టమగును. "నాఉద్దేశ్యము మార్చుకొనవల సిన యావశ్యకత లేశమేనియులేదు. కాని శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టుచున్నారు. జస్టిసుపా ర్టీవారి అభిప్రాయము మనాభిప్రాయముతో నేకీ భవించదు. ఈముప్పును ఆపుకొనుటకు దేశమంత యు నడుముకట్టుకొనవలసెను." అని జామొరిన్‌గా రు వ్రాసిరి దేశమంతయు బిల్లుశాసనమగుటకే అనుకూలించునను విషయము తేటతెల్లము. గురు వయ్యూరు దేవాలయకవాటములు చిరకాలము హరిజనులయెడల బంధితములుగ నుండజాలవు

—

స్థానిక వార్తలు

హైద్రాబాదుమద్యపాన నిగ్రహసంఘము

—

ఈక్రిందిపెద్దలను హైద్రాబాదుమద్యపాన నిగ్రహసం ఘసభ్యులుగా పనిచేయుటకు తా॥ ఘు॥ వ॥ నిజాముసర్కారు వారు ఎన్నుకొనినారు.

అధ్యక్షుడు

నవాబు మీర్జాయార్జంగు బహదూరు, ప్రధానన్యా యమూర్తి.

సభ్యులు

౧ రాజాబహద్దూరు వెంకటరామారెడ్డి పోలీసుకమీషనరు
౨ ఖానుసాహేబు అబ్దుల్‌కరీం బాబుఖాను,గౌరవమేజిస్ట్రేటు, సికింద్రాబాదు
౩ నాయబ్‌ఖాన్, హైకోర్టుజడ్జి
౪ రెవరెండు, యస్. ఏ. సేకరు.
౫ డాక్టర్ బి ఆర్. ... వరంగలు

(ఇ బా.)

ప్లేగుటీకాలు

—

ప్రకటన

నగరమందు ప్లేగు విరివిగా వ్యాపించియున్నపుడు టీకాలువేసికొనుట అవసరము గాదను నొకయభిప్రాయము వ్యాప్తి జెందుచున్నట్లుల వినుటకు హైద్రాబాదు ప్లేగుశాఖవా రెంతయు జింతిలుచున్నారు ఈయభిప్రాయమునకు గొందరు వైద్యులుచేయునాయినాడ చేయూతనొసగుచున్నారనియు చెప్పుచున్నారు ఇంతకంటె యసత్యమైనదిలేదు. ఎలుకల యొక్కయు ప్రజలయొక్కయు చావులు మిక్కిలియెక్కువగా నున్నప్పటికన్న టీకాలవసరమగుసమయము మరియొకటిలేదు.

ఇప్పుడు హైద్రాబాదులో ఎలుకలు ప్లేగువల్ల చచ్చు చున్నవి అయినను అదృష్టవశమున పలువారువ్యాపించి జయ ముతో ఎలుకలసంఖ్యను తగ్గింపగల్గినాము బాగ చేయుటను కార్యపూర్ణముగా వలంబించి మనుష్యులకు ప్లేగు విశేషముగ వ్యాపించకుండ చేయగల్గినాము. అయినను అందరును టీకా లువేయించుకొనవలెను నమ్మునంతవరకు వ్యాధిని పూర్తిగా నిర్మూలింపజాలము

—

ప్రత్యేకదైనిక ప్లేగునివేదిక

ఈక్రిందియిచ్చియున్న సంఖ్యలు హైద్రాబాదునగర మందు ప్లేగుప్రారంభమైనది మొదలుకొని నగరము చదర్ఘా టు, పరిసరగ్రామములు, సైన్యప్రదేశము కలిపి సర్కారు వారి యారోగ్యశిబిరములలో—చేర్పించబడిన వారి సంఖ్యను ప్లేగుతగిలిన వారియొక్కయు ప్లేగువల్ల చచ్చినవారి యొక్కయు మొత్తములను తెల్పును

తేది	తగిలినవారు	చచ్చినవారు
౬-౧-౧౯౩౭	౩౬౨	౨౭౯
౭-౧-౧౯౩౭	౫౫౧	౨౮౨
౮-౧-౧౯౩౭	౩౫౩	౨౮౩

ఇంతవరకు టీకాలువేయబడినవారు ౬౫౬౪౯ వాగ కేయుబడి సర్కారు నుండి ఇండ్లు ౩౩౬౮ బాగ చేయబడినవి ౧౦౧౩౬౩ సర్కారువారియారోగ్య శిబిరములయందున్నవారు ౧౨౨౯

—

అస్పృశ్యులకువిందు

(ఒకవిలేఖరి)

౨౬-౧౧-౧౯౩౭ వతేదీన నాంపల్లిలో శ్రీ యస్ విజయరంగము గారు తమతల్లిగారి సాంవత్సరికమునాడు హరి జనులను యింటిలోనికి పిలిపించి వారికి తృప్తికరముగా భోజన మును పెట్టించిరి విజయరంగముగారికి ఆయురారోగ్యసంప దలను హరిజనులకొరకు శాంతము గలుగుగాక యని ఎరాత్రము ప్రసాదము తినివిందు భుజించి వెడలిపోయిరి

—

గద్వాలమహారాణీగారి విరాళము

గద్వాలసంస్థానాధీశ మహారాణీగారు రెసిడెన్సీబజారు లోని బాలికోన్నతపాఠశాలకు నిజాంసాహీ వీధియందున్న యక్స్పెర్మెంటలు విద్యాలయమునకును ౧౫౦౦ రూప్యములసాం వత్సరికవిరాళమును ప్రసాదించినారు

—

సికింద్రాబాదులో ప్లేగు

డిసెంబరు ౩ వతేదీతో అంత్యమగువారము సికిం ద్రాబాదు కంటోన్మెంటులో ప్లేగువల్ల మరణించినవారు ౧౭ మందిగలరు

—

భూగృహమాత్యప్రయత్నము

నాంపల్లియందుండు మరియాంబాయియను ముప్పది యేండ్లవయస్సుగల స్త్రీపై హైద్రాబాదునగరపు పోలీసువారు హత్యాప్రయత్నమను నేరమున్నట్టి వ్యాజ్యమువేసినారని తెలి యుచున్నది ఈమెకు ౧౫ నెలల బాలశిశువున్నాడు ఆశిశువు నాల్గుమూడునెలలనుండి జబ్బుతో బాధపడుచుండెనట బాధ ను సహింపలేక శిశువును చంపుటకై తల్లి ఆశిశువును తొట్టెలో పడవేసి పారిపోయెనట అయినను శిశువు ప్రాణము పోకముం దె తొట్టెలోనుండి బయటకు తీయబడి ఉస్మానియా దవా ఖానకు తీసికొనిపోబడెను అచ్చట పడుచున్న శిశువుమరణిం చెను మరియాంబాయిని యింతకై పోలీసువారరెస్టు చే సి కేసుపెట్టినారని తెలియుచున్నది

—

రూ ౨౫౦౦ ల నపహరించుట

మహబూబాబాదు తాలూకా మీర్జాఅలీ గొందియాగారు నివసించు ను మహమ్మదు అర్షఫాలియను పేరుగల మన్సబ్దారు యింటి లో ౨౫౦౦ రూపాయల విలువగల సొత్తును వస్తు వులును అపహరింపబడినవనియు అవిషయమై హైద్రాబాదు నగరపు పోలీసువారు విచారించుచున్నారనియు తెలియు చున్నది

పదకొండవ తారీఖున ప్లేగు తప్పించుకొనుటకై ఆయన టవకలి యాకత్పురమందు ఉంటున్నాడట అయినను వార ము నకు దొంగ మూడుసార్లు మీర్జాఅలీఇంటికి వచ్చి ఇనుము తీసుకొని పోవుచుండెడివాడట ఇట్లుండగా నవంబరు ౧౦ వతేదీనాడు పరిశీలించినప్పుడు బయటిగోలుపులో ౪ చిక్కు పోయినను గొలుసు తెరువబడి ఉండెనట లోపలికిపోయి చూడగా వస్తువులు చిందరవందరగా పడియుండెనట పెట్టె పగులగొట్టబడి ౨౫౦౦ రూపాయలున్న సంచి యు ౨౫౦౦ రూపాయల విలువచేయు వస్తువులు కనబడనందు న పోలీసువారికి తెలుపబడెను ఇంతవరకు ఎవరిని అరెస్టు చేసినట్లుల గనపడదు

—

విజ్ఞప్తి

శ్లో॥ సమోహాం సర్వభూతేషు నమేద్వేష్యోస్తి నప్రియః
యేభజంతితుమాంభక్త్యా మయితేతేషుచాప్యహాం
(భగవద్గీత అ ౯. శ్లో. ౨౯)

దైవీసంపద్విమోక్షాయ నిబంధాయాసురీమతా
మాశుచః సంపదందైవీమభిజా తో౽సిపాండవ॥
(అధ్యా. ౧౬. శ్లో. ౫)

౧౯౩౩ జనవరి రెండవతేదిలోపల గురువయ్యూరు దేవాలయద్వారములు సమస్తహిందూజనులకు ప్రవేశించుటకుగాను తెరువబడనియెడల మహాత్మాగాంధిగారు మరియు శ్రీయుతులు కెల్లప్పన్ గారును నిరశనవ్రతనిష్ఠులై ప్రాయోపవేశమును చేసెదరు.

నేడు మనము నాలుగుకోట్లసంఖ్యగల మన హరిజన సోదరులకై యుద్ధమును చేయుచున్నాము. ఇతరహిందూ సోదరులకువలె హరిజనసోదరులకుగూడా దేవాలయప్రవేశాది స్వాతంత్ర్యము కలుగవలెనని మహాత్మగాంధీగారు మరియొకనిరశనవ్రతమును బూనుటకు సంసిద్ధులైయున్నారు. దేవుడు మానవుని పవిత్రీకరించునేగాని చేయగలడు కొందరు మూర్ఖులు నమ్ముచున్నట్లు మానవుడు దేవుని యపవిత్రునిగా చేయజాలడని జ్ఞాపకముంచుకొనుడు.

గురువయ్యూరు దేవాలయపు అధికారులు, తద్దేవాలయమునందు దేవునిగొలిచి, తమ జన్మోద్ధరణ గావింపదలచిన ఏమానవునినైనను యాటంకపరుపగూడదని మీయభిప్రాయమున్నయెడల, మీరు మావద్ద సంతకము చేయవలసినదని మనఃపూర్వకముగా ప్రార్థించుచున్నాము.

ఈ సంతకములన్నియు, గురువయ్యూరు దేవాలయాధికారుల యొద్దకు—హిందూసంఘముయొక్క యంతరంగము విస్పష్టముగా యున్నదని తెలుపుటకుగాను పంపబడుచున్నవి గురువయ్యూరు దేవాలయద్వారములను తెరచుటకు దోడుపడుటవల్ల మీరు ప్రాయోపవేశమునకు సంసిద్ధులైయున్న మహాత్మ గాంధీగారియొక్కయు, మరియు కెల్లప్పన్ గారియొక్కయు ప్రాణములను గాపాడిన వారగుదురు.

స్వాతంత్ర్యము మనకు ప్రతి మానవుడు పరులకు స్వాతంత్ర్యము నొసగుట నేర్చుకొనుచుండవలెను

సంతకముచేయదలచినవారు రెసిడెన్సిబజారులో మరియు ఖాదీవస్త్రాలయము వద్దను డాక్టర్ జి. యస్ మేల్కోటె గారి యింటివద్దను విచారింప ప్రార్థితులు.

గాంధిసేవాసేన.

అస్పృశ్యతా నిర్మూలనోద్యమము

గ్రామవాసుల చిత్రతర్కములు

అస్పృశ్యతా నిర్మూలనమునకై జరుపబడు ప్రయత్నములవలన బొల్లేపల్లి కొండగ్రామములలో కొన్ని విచిత్రములైన వదంతులు వ్యాప్తిజెందినటుల దెలియుచున్నది గాలిగూడలోని రామమందిరములోనికి హరిజనులను రానిచ్చి తర్వాత విగ్రహములను శుద్ధిచేసినారను వార్త తెలిసినప్పుడు, సదరు గ్రామములోని ప్రజలు శ్రీరామభగవానుడు రామమందిరపు పూజారికిని ట్రస్టీగారగు నామనసాయను గారికిని స్వప్నములో కనబడి అస్పృశ్యుల ప్రవేశమునకు కోపగించినందున శుద్ధిజరిగినదని తెలుపసాగిరి.

ఇప్పుడు పూజారి విగ్రహములకు శుద్ధిజేసియు మరణించెనని విని ఆ గ్రామములో మొదటిదానికి విరుద్ధముగు మరియొకవదంతిలేచినది. భగవంతునికి హరిజనులను వెలివేయుటయు హరిజనులు ప్రవేశించినపుడు తన విగ్రహములకు శుద్ధిచేయుటయు యిష్టములేదుగనక పూజారి మరణించెనని పల్లెవారు తలచుచున్నారట.

నల్గొండ పైర్లు: శిస్తులభారము

విచారణావశ్యకత

(ఒకవిశేషరి)

వర్షము, పైర్లు.

నల్లగొండ జిల్లాయొక్క అన్ని తాలూకాలలో వర్షము సగటున వాకతీరుగా కురిసి చెరువులు కుంటలు చాలామట్టుకు నిండినవి. పైర్లు మాపాయిలో పడియగాలవచ్చును. పునాసాచేలకు తెలంగానాలో సాధారణముగా ఎడువు (పెంట) వేయరు కాబట్టి పంట లోపించియుండును. పశువుల దుర్బలమైనవి. రైతులు బక్కపేదవారు పశువులకు మేతతక్కువ. రైతులకు బువ్వబట్టలు బాగుగా లభింపవు. ధాన్యములకు ధరలులేవు. సర్కారువారి శిస్తు చెల్లించుటకై నియమిత కాలము హెచ్చింపబడెనుగాని దీనివలన పేదరైతులకు కష్టములనుండి విముక్తి కలుగదు. ప్రభుత్వమువారు చితకీలని పన్నులు తగ్గించుటకై ఒక్కొక్కగ్రామమునందును రైతులయొక్కయు పశువులయొక్కయు క్షేమమునకై విచారణలు బాహుళ్యముగా చేయవలసిన యవసరముగలదు.

స హ కా ర ము

వస్త్రములను తయారుచేయువానికిని వాటినను భరించువానికిని సహకారము నొచ్చవలసిన యవసరము ఎక్కువగానున్నది; ముఖ్యముగా వస్త్రముల ధరలు వీలైనంత తక్కువ చేయవలసి యీ కష్టకాలమందు అట్టిది చురించేయునవసరము.

ఈ సమస్యను ఆలోచించి, యుద్ధవస్త్రములను తయారుచేయువారు నగరమున ఒకపద్ధతి నేర్పరచినారు. దీనిప్రకారము వారు ఇండియాలో నిషిద్ధస్థలములలో తమ సొంతచిల్లర దుకాణములను స్థాపించి. కొనువారితో ముఖపరిచయము ఎక్కువ దగ్గఱసంబంధమును కల్పించుకొనుచున్నారు.

దీనిఫలితమేమి? ఇప్పుడు హైదరాబాదులో ఎంత నాణ్యమైనగుడ్డలు కావలసిన యంత నాణ్యమైనవి దొరకును. అవి నేయుగా యంత్రశాలలనుండియే వచ్చును. మీ కొనుటకును, మీ అవసరములకును అవి చక్కగా సరిపోవును. వాటిధరలు, అవి సరిపడినట్లు చేయునాటికిని పొందబడినప్పటికిని, ఎంతో తక్కువగా యున్నవి.

ఇక్కడ కొన్ని సాటిలేని విలువగల వస్త్రములను దెల్పుచున్నాము.

(ధరలు హాలీ సిక్కాలో.)

కోటుగుడ్డలు

అన్నిరకముల కోటులు. పలువిధముల రంగులు మాదిరిలు, శాలకోలను పనిచేయును. అవి చక్కగా సరిపోవును, హాయిగానుండును, ఊలినను రంగుపోదు. అనేకరకములను గజము ౧౮ం౦ అపైన అమ్ముచున్నారు. అయినను మేము గజము ౧౦ అణాలకే యిచ్చుచున్నాము.

షర్టుగుడ్డలు

క్రొత్తరకములలో అందమైన నకిశీ నీకెట్లు వంటివి కావలెనన్న ఒకటి వంటివి దొరుకును. గజము ౧౦ అణాలు. ఇటువంటివి మరియెచ్చటను దొరకవు.

తువాలులు

రమ్యమైన రంగులు లక్ష్మణము టవలింగ్. గజము ౧-౭-౭ కొలతలుగల గుడ్డ. వివిధ్ది అందములుగల తువాలులు ౧-౨-౭ తెల్లటి హాక్బ్యాక్ టవలులు ౧-౩-౭

మద్రాసువారి చేతిగుడ్డలు

అతిరమ్యమైన ఒక్కొక్క వర్ణములుగల ఒక్కొక్క గజము ౧-౧-౩ నుండి వస్త్రాలే. వాటితో కులతూగు చేతిగుడ్డలు డజను ౧-౪-౮-౦

EDSU Fabrics

యుద్ధవస్త్రములు అల్లాఉద్దీన్ బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాదు.

అస్పృశ్యతా నిర్మూలన ప్రచారము

నూతనముగా స్థాపితమైన కోయంబత్తూరు జిల్లా అస్పృశ్యతా నిర్మూలన సంఘమువారు నవంబరు ౨౭ వ తేదినాడు మొదటి సమావేశమందు స్థానిక హరిజనుల యిబ్బందులను ఆలోచించిరి. త్వరలో హిందూ నాయకులతోను దేవళముల ట్రస్టీలతోను వివరముల నాలోచించుటకు తీర్మానించిరి.

వంగానుముల బారు క్లబ్బువారు నవంబరు ౨౪ వ తేదికాడి "గురువాయూరు దేవళములోనికి హరిజనుల ప్రవేశమునుగూర్చి దేశమంతయు తల్లడిల్లుచున్నది. దేవళములోనికి హరిజనులకు ప్రవేశమిచ్చి పురుషోత్తములగు కేలప్పను మహాత్మ గాంధిగార్ల అమూల్య ప్రాణముల గాపాడవలెను" అని ఏకగ్రీవముగా తీర్మానించి ఆతీర్మానమును తంతిద్వారా జామొరిన గారికిని తిరువాన్కూరు కొచ్చిను మహారాజు గార్లకును పంపిరి.

నవంబరు ౨౫ వ తేదినాడు జమ్మలమడుగులో పి. శ్రీనివాస మొదలియారుగారి అధ్యక్షత క్రింద జరిగినసభలో జిల్లాయందంతటను అస్పృశ్యతానిర్మూలన ప్రచారము జరుపుటకొరకు సంఘమేర్పడెను.

గుడివాడ తాలూకాలోని చవుటపల్లి గ్రామమందున్న సోమేశ్వర స్వామి, కేశవ స్వామి, రామ, వీరాంజనేయ స్వామి దేవాలయములలోనికి నవంబరు ౩౦ వ తేదినాడు సవర్ణులు హరిజనులతోకూడ భజనచేయుచు ప్రవేశించిరి. హరిజనులు ప్రవేశించుటకు ధర్మకర్తలును గ్రామ ప్రజలును ఒప్పుకొనిరి.

శ్రీరాయసం వెంకట శివుడుగారు, బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు, వేలూరియజ్ఞనారాయణశాస్త్రిగారు, చెరుకువాడ వెంకట నరసింహం పంతులుగారు గుడివాడ తాలూకాలో ప్రచారము చేయుచున్నారు. గుడివాడలో వీరు పెద్దసభ జరిపిరి. తర్వాత నందివాడ గ్రామమునకు పోయిరి. అచ్చటను సభజరిగిన తరువాత సుమారు ౪౦౦ మంది సవర్ణులును ౧౦౦ మంది యువర్ణులును కలిసి వీధులలో భజనచేయుచు ఊరేగిరి. పిమ్మట హరిజనుల పెద్దలిద్దరు సవర్ణుల బావులలో నీరుతోడిరి. హరిజనుల బావులలో సవర్ణులును అట్లే నీరుతోడిరి. హరిజనులు తోడిననీటిని సవర్ణులు త్రాగిరి. అటుతర్వాత రామమోహన గ్రంథాలయ భవనమున అందరును కలిసి అల్పాహారములను భుజించిరి.

నవంబరు ౨౫ వ తేదినాడు తిరుపూరు పుర పాలక సంఘము సమావేశమై ఆది ద్రావిడులకు తక్కినవారితో సమాన ప్రతిపత్తి నిచ్చుటకును అంటరానివారికి యిదివరకుండిన ప్రత్యేక పాఠశాలను నాపివేయుటకును నిశ్చయించిరి.

నవంబరు ౩౦ వ తేదినాడు మద్రాసులో తిలక ఘట్టమువద్ద హరిజన దేవాలయ ప్రవేశమునుగూర్చి గొప్ప సభజరిగెను. శ్రీ. కా. నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగా నుండిరి. శ్రీమతి కస్తూరిబా గాంధిగారు మొదట యుపన్యసించిరి. తర్వాత శ్రీమతి కమలాదేవిగారును, చక్రవర్తి శెట్టిగారును, సి. రాజగోపాలాచారిగారును, స్వామి సహజానంద గారును క్రమముగా అస్పృశ్యతా నిర్మూలించుటకై హరిజనులకు దేవాలయములు తెరువవలెనని సభలో ఉపన్యాసముల నిచ్చిరి. [illegible] ప్రజలనప్పయ్య ... శ్రీ ... గారు వచ్చిరి.

గంజాముజిల్లా హిందూ సేవాసంఘ సాధారణకార్యదర్శియగు జయంతి వెంకటనారాయణగారు శ్రీకాకుళమందు అస్పృశ్యతా నిర్మూలనోద్యమమును ప్రారంభించిరి. ఇందుకుగాను మొదట బహిరంగసభను జరిపి శ్రీకాకుళమునకు ఒక అధ్యక్షుడును ఒక కార్యదర్శియుగల ఉపసంఘమునొకదాని నేర్పాటుచేసిరి. వీధివీధియందును హరిజన దేవాలయ ప్రవేశమునకు ప్రజాభిప్రాయము ననుకూలము జేయుటకై ఏర్పాట్లను చేయుచున్నారు.

గురువయ్యూరు దేవాలయ సమస్య

మహాత్మునకును జామొరిను గారికిని ప్రత్యక్ష సంభాషణ మవసరము

బిర్లాగారి యభిప్రాయము

అఖిలభారత హరిజనోద్ధారక సంఘాధ్యక్షులగు ఘనశ్యామదాసు బిర్లా డిశంబరు ౧ వ తేదినాడు నయము బొంబాయికి విచ్చేసిరి. మధ్యాహ్నమున ఎరవాడకుపోయి మహాత్ముని సందర్శించుటకు పూర్వమిట్లు నుడివిరి.

"భారత సంఘమువారు దీక్షగా పనిచేయదలచినారు. వారుదిష్టమగు కార్యక్రమమును సిద్ధపరచినారు. ముందు జరుగనున్న సభలోనది వెల్లడింపబడును జామొరినగారు ఎరవాడవచ్చి మహాత్మునితో సంభాషించునెడల యీగురువయ్యూరు సమస్య పరిష్కారమగును గానదీనిని గూర్చి నేను జామొరినుగారికి తంతివార్త నంపదలచితిని. ఇదిచాల ముఖ్యతమము. జామొరినుగారు యెరవాడకు రాజాలనిచో గాంధిమహాత్ముడుకల్లికోటకువెళ్లి జామొరినుగారితో మాట్లాడుటకు సౌకర్యములను కలుగజేయవలెనని నేను దొరతనమువారిని కోరెదను. దీనినిగూర్చి నేను నేను మహాత్మునితో సంభాషించెదను."

మద్రాసు ఆంధ్రవిద్యార్థుల సమావేశము

౧౯౩౨

నవంబరు ౨౭ వ తేది సాయంకాలమున తిరువళిక్కేణిలో మినర్వాహాలునందు మద్రాసునగరమందలి వివిధవిద్యాలయములకు జెందిన ఆంధ్ర విద్యార్థులును, విద్యార్థినులును పలువురు సమావేశమై సాధారణకార్యదర్శిని సంయుక్తకార్యదర్శిని కోశాధిపతిని యెన్నుకొనిరి. వివిధవిద్యాలయముల ప్రతినిధులు కార్యనిర్వాహక సభ్యులుగ నెన్నుకొనబడిరి. కార్యనిర్వాహకవర్గ సభలోనే తయారుచేయబడిన నిబంధనలు సవరింపబడి యామోదింపబడెను.

రెండురోజులు తిండిలేదు

పోలీసుస్టేషనులో బంధించి విడిచిపెట్టిరి

యస్ సి రాఘవను కాంగ్రెసుప్రచారకుడు ఈనెల ౨౫ వ తేదీన ఇతనిని పోలీసు లరెస్టుచేసి స్టేషనుకు తీసికొనిపోయి ౨౬ వ తేది సాయంకాల మైదుగంటలకు వదలిరి. ఇంటికిపోవుచుండగ తిరిగి మరొకపోలీసరెస్టుచేసి స్టేషనులో బంధించి ౨౭ వ తేది సాయంకాల మైదు గంటలకు వదలెను. అంతవరకు అతనికి త్రాగుటకుగాని తినుటకుగాని పోలీసులేమియు నివ్వలేదని యతడు చెప్పెను.

హోరుగారి యాత్రకు ఇండియాలీగు ప్రతినిధుల యుత్తరము

లండను! నవంబరు, ౩౦:—

"మేము కాంగ్రెసువారితోను ప్రభుత్వము వారితోనుగూడ సంభాషించితిమి. ఒకరికంటె యింకొకరికి అధికమగు దురభిప్రాయము కలుగునని యెవ్వరును చెప్పజాలరు మేము నిజస్థితిని తెలుసుకొన్న కాంగ్రెసు ఉద్యోగుల సహాయము కోరితిమి. ఆరీతిగా ప్రజలతో సన్నిహితసంబంధము మాకుగలిగినది. అన్నిపక్షములతోను సంభాషించితిమి. దొరతనమువారి అభిప్రాయము దరికిని తెలిసియేయున్నది. ఇదివరకు బ్రిటిషువారెవ్వరును చూచియుండని విషయములను మేము చూచితిమి. వాటిని బ్రిటిషుప్రజలకు తెలియజేసెదము." అని మోనికావాట్లేకన్యగారు తెలిపిరి,

("హిందూ" విలేఖరి)

అస్పృశ్యతా ప్రతిఘటనదినము

డిసెంబరు ౧౮ వ తేదినాడు జరుపవలెనని మహాత్మునికోరుట

క్రొత్తఢిల్లీ, డిసెంబరు, ౬

డిసెంబరు ౧౮ వ తారీఖున అస్పృశ్యతా ప్రతిఘటన దినముగా నెంచవలెనని మహాత్మగాంధిగారు తెలుచున్నారు. ఆ నాడు ఇండియాలో నంతటను సభలు జరిపి అస్పృశ్యతను నిర్మూలించుటకు ఎడతెగని ప్రచారము చేయుటకు తీర్మానములను చేయవలెను. హిందూదేవాలయము లన్నింటిలోనికి అందు ముఖ్యముగా గురువయూరు దేవాలయములోనికిని హరిజనులకు ప్రవేశము కల్పించుటకు ప్రత్యేకమైన తీర్మానములను చేయవలెను.

అ ప్ర

సాంఘికసంస్కరణమునకు కాంగ్రెసుప్రచారకులర్హులా?

గాంధిమహాత్ముని లేఖ

అస్పృశ్యతా నిర్మూలన ప్రచారము తీవ్రముగా ప్రారంభింపబడినది మొదలు మొదటి సాంఘికసంస్కర్తలనదగు శాసనోల్లంఘనోద్యమమునచేరిన కాంగ్రెసు ప్రచారకులనుగూర్చి వాదము జరిగెను. అందుచే బి. జి. కృష్ణమూర్తిగారు కాంగ్రెసు ఉద్యమమందుచేరి జైలు ననుభవించినవారు అస్పృశ్యతా నివారణ ప్రచారమందు చేరినచో యీయుద్యమమునకు భంగముకలుగునా అనువిషయమై మహాత్మునికిలేఖ వ్రాసిరి. మహాత్ముడిట్లు క్రిందిరీతి నిచ్చెను ప్రత్యుత్తరమును వారు వాక్యము... యుండెను

ఎఱవాడ సెంట్రలుజైలు

నవంబరు 20:—

ప్రియమిత్రమా, శాసనోల్లంఘనోద్యమముచే కారాగృహమనుభవించిన వారు అస్పృశ్యతానిర్మూలనమునకు సాయపడుట శోభించుట మాకున కాశ్చర్యముకలుగుచున్నది.

యం. క. గాంధి.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ 3,36,00,000
వసూలయిన	1,68,00,000
రిజర్వు,	80,00,000

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొను వారి ఉపయోగార్థమై మేము నెలకు రూ 1-0-0 రూ 2-0-0 అంతకెక్కు మొత్తపుప్రిమియములతో రూ 500లు, రూ 1000లు విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలముకొరకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్)   జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు దక్కన్

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రావీణ్యముగల అక్చ్యువరి మ. రా. రా. శ్రీ. కె బి. మాధవ. ఎం. ఏ. ఏ. ఐ ఏ. గారు రొసంగిన అభిప్రాయము.

„ బొహుళ్యమగు కర్షక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సుఆఫీసు సాయము గలుగనటువంటి ఇతరపద్ధతులకు మితవ్యయము ఇన్షూరెన్సుకు గురించియు మరణము మొదలగు అపాంగర దశలనావర్తులను గురించియు బోధపఱచవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున, డాక్టరు పరీక్షలేక శాస్త్రీయముగు స్వల్పవ్యయ పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సుకంపెనులను ఆదరించేలోనికి తేవలసిన అవసరమున్నది"

స్టార్ పాలసియే యీ అవసరములను పూర్తిజేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకవారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకముగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (అక్చ్యువరి) యొక్క సహాయానుమతులు లేని యాకంపెనీల బారినుండి తప్పించుకొనుటగూడ, ప్రజలకు అవసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. చీఫ్ సెక్రటరి హనుమకొండ వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

కల్దారు సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	3½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ శేక కల్దారు కరెంటుఎక్కౌంట్లు (జనవరినుండి జూన్ వఱకు)	1½
కల్దారు కరెంటు ఎక్కౌంట్లు (జూలైనుండి డిసెంబరువఱకు)	1

ఎక్కౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువ వచ్చును.

ఫిక్సడ్ డిపాజిట్లు తీసుకొన బడును

శేర్లు, వివరములు, బ్యాంకునందు తెలుసుకొన వచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఏ. ఐ. బి. సెక్రటరి   ఎస్. ఎమ్. విజయరం ఏజంటు

CASTOPHENE
REGD.

మలబద్ధము తొలగిపోవును, కడుపునకు బలమొసంగుటకును దివ్యౌషధము

మలబద్ధము విూ ఆరోగ్యమును చెరుపును తలనొప్పి, బలహీనత, జలుబు, అజీర్ణము మున్నగునవి కలిగించును. దీనిని పోగొట్టుకొనుటకు కాస్టొఫీన్ నియ్యని విరేచనాకారియగు చాకోలేట్ నుపయోగించుము ఇది అన్ని బాధలతొలగించును అన్నకోశమును కోష్ఠమును బాగుపరచును విషపదార్థములను దేహమునుండి తొలగించును

కాస్టొఫీన్ రుచికరమును, సురక్షితముగను, పనిచేయును అభ్యాసము లేకుండ చేయునట్టిది. ఇది వాడుటకు ఆహ్లాదకరముగను, చాక్లెటువలె రుచికరముగను, నుండును అన్ని ఔషధ విక్రయశాలలలో దొరుకును 8 చాక్లెట్లుగల పాకెటు వెల 2 అణాలు 20 గల సీసావెల ఒక రూపాయి

కాస్టొఫీన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా) పోస్టుబాక్సు నం. 88. కరాచీ

కెమిస్టులందరి వద్దదొరకును.

Castophene ManufacturingCo (India)
P.O. B No. 88 KARACHI

జ్యోతిష్యము

భవిష్యత్తునుగురించి మూడుప్రశ్నలకు. రు 1-8-0 లు మూడుసంవత్సరముల ఫలితమును వ్రాయుటకు రు 3-0-0లు ఆయుఃఫలము వ్రాయుటకు రు 5-0-0 లు జననకాల సమయమును, సరియగులేక ఉత్తరము వ్రాయుసమయమును వయస్సును, అవశ్యముగా తెలుపవలయును.

చిరునామా — వి. యస్ ఆచార్య 510-A (రెసిడెన్సి) బజారు (రెసిడెన్సి హెడ్ పోలీసుస్టేషనువద్ద) హైదరాబాదు (దక్కన్)

స్వదేశి స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశి కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సళ్లను, ప్రింటింగుఇంకు మున్నగువస్తువులన్నియు సాకులో నుండును, వ్యాపారస్థులకు పుస్తకములపై వ్రాత వెచ్చించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా పంపెదము అత్యంతప్రత్యేక ధరములు ఇండియ బుకులో జాబుపంపెదము.

ది హైదరాబాద్ కమర్షియల్ అండుకో (మదరాసు పెన్సిళ్లకు ఏజంట్లు) గౌలిగూడ హైదరాబాదు)

ఖుబూలియతులు

అనుకూలముగుముచ్చతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేయిచున్నాము. ప్రతులు మిగులుట లేదు అలస్యముచేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. 100 కి రు 2 లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము, హైదరాబాదు

భగవానదాస్ నారాయణజీ అత్తరువ్యాపారము పత్తర్‌గట్టా హైదరాబాదు

మావద్ద అన్నివిధముల, స్వదేశి విదేశి అత్తరులు తైలము అగరుబత్తీలు కుంకుమపువ్వు చాయకట్టు మొదలగునవి అమ్మబడును.

R... No. ... 5

Reg No. M. 2185

STAMP

Printed and published by G, Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.